తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, జనవరి 31, 2025 | సంపుటి-1 సంచిక-50 పేజీలు - 10

The Largest Readers Local Digital




తెల్లాపూర్‌లో..

# కాలువలు కబ్జా!

రెచ్చిపోతున్న రియల్ మాఫియా

- సిరిమయ కుంట కాల్వను ఖతం చేసేందుకు స్కెచ్
- మూడు సార్లు కాల్వను పూడ్చినా పట్టించుకోని అధికారులు
- తెల్లాపూర్‌లో ప్రశ్నార్థకంగా మారిన కాల్వల పరిస్థితి
- అక్రమార్కులకు అండగా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

వివరాలు 3లో



సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీలోని చెరువుల కాల్వలు రియల్ మాఫియా చేతిలో పడి కనుమరుగవుతున్నాయి. దశాబ్ధాలుగా వరద నీటితో ప్రవహించిన కాల్వలు నేడు రియల్ మాఫియాకు బలవుతున్నాయి. తెల్లాపూర్ పరిధిలో ఉన్న మేళ్ల చెరువు, చెలికుంట, వనం చెరువుల పరివాహాక ప్రాంతాలు ఇప్పటికే సగం కబ్జాలు కాగా తాజాగా సిరిమయ కుంట కాల్వకు ఎసరు పెట్టారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల బార్డర్ నుండి వచ్చే సిరిమయ కుంట కాల్వను యధేచ్చగా ఆక్రమించి మట్టిని నింపుతున్నారు. నారాయణరావు లే అవుట్‌లోని జీ బ్లాక్ వద్ద ఈ సిరిమయ కుంట కాల్వను పూర్తిగా ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా స్థానిక అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తెల్లాపూర్ ప్రాంతంలో రియల్ భూమ్ పెరిగి ఇక్కడి భూములకు రెక్కలొచ్చిన విషయం తెలిసిందే. ఇదే అదనుగా ప్రభుత్వ భూములు, చెరువులు వాటి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై రియల్టర్ల కన్ను పడింది. అదీ కూడా సరిపోదు అన్నట్లు చెరువుల కాల్వలను కూడా వదలకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారు.

(రామచంద్రాపురం-సిరిన్యూస్)



- అమలు కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్
- అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఏ హామీ సరిగా నెరవేర్చలే
- ఢిల్లీ నుండి వచ్చిన నకిలీ గాంధీలు గాలి మాటలు చెబుతున్నారు
- బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి

# మితిమీరుతున్న కాంగ్రెస్ మోసాలు

3

అమలు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బట్టి జగపతి, మల్లికార్జున్ గౌడ్, కృష్ణారెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు తో పాటు కలిసి వినతి పత్రం అందజేశారు. పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా అమలుచేయలేదన్నారు. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

- మెదక్ జిల్లా ప్రతినిధి, (సిరి న్యూస్)

# పోటెత్తిన భక్తులు

రెండో రోజుకు పుల్లూరు బండ జాతర

- లక్ష్మీనరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు



2

## కొడకంచి జాతరకు సర్వం సిద్ధం

- బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆదినారాయణ స్వామి
- వెయ్యేండ్ల చరిత్రగల ఆలయం
- స్వయంభుగా వెలసిన స్వామి

2

రోడ్డు ప్రమాదంలో

# చిరుత మృతి

- 44వ జాతీయ రహదారి పై ఘటన
- రోడ్డు దాటుతుండగా ప్రమాదం
- వివరాలు వెల్లడించిన అటవీశాఖ అధికారులు

10



గంజాయి రవాణాపై

# ఉక్కుపాదం

- మునిపల్లి పోలీసు, సీసీఎస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్
- నిషేదిత 32 కిలోల ఎండు గంజాయి స్వాధీనం
- 10 సెల్‌ఫోన్లు, మూడు వాహనాలు.. రూ. 50వేల నగదు సీజ్
- పోలీసుల అదుపులో ఏడుగురు నిందితులు
- వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ ఏ.సంజీవ రావు

10





# భక్త జనసంద్రం.. పుల్లూరు బండ జాతర



సిద్దిపేట రూరల్, జనవరి 30 సిరి న్యూస్

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు బండ లక్ష్మీనరసింహ స్వామి బండ గురువారం భక్త జనసంద్రంగా మారింది.. రెండో రోజు జాతరకు భక్తులు వేల సంఖ్యలో పోటెత్తారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచారి, ఆలయ కమిటి చైర్మన్ కనకయ్య ల ఆద్వర్యంలో స్వామి వారికి సుప్రభాత సేవా, విశేష అర్చన, గోపాల కాలువల ఊరేగింపు నిర్వహించారు. కళాప్రసాద్ కళాబృందంచే జానపద సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ జాతరకు సిద్దిపేట నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.



# కొడకాంచి జాతరకు సర్వం సిద్ధం

- బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆదినారాయణ స్వామి
- వెయ్యేండ్ల చరిత్రగల ఆలయం
- స్వయంభుగా వెలసిన స్వామి

**జిన్నారం, జనవరి 30 సిరి న్యూస్:** జిన్నారం మండలలోని కొడకాంచి గ్రామ శివారులో శ్రీదేవి భూదేవి సమేత ఆదినారాయణ స్వామి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశారు ఈ ఆలయంలో పది రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ఫౌండర్ చైర్మన్ అల్లాని రామోజీరావు తెలిపారు స్వయంభుగా కొలువుదిరారు శ్రీదేవి భూదేవి ఆదినారాయణ స్వామి క్షేత్రంగా పిలుస్తారు మాఘమా అమావాస్య పురస్కరించుకొని ఈనెల ఒకటో తేదీ నుంచి పదో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు ప్రతి ఏట ఫిబ్రవరిలో ప్రారంభమై పది రోజులపాటు జరిపే బ్రహ్మోత్సవాల్లో భక్తులు గుండంలో పుణ్యాస్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు స్వామి వారి ఆలయానికి వెయ్యిళ్ల చరిత్ర ఉంది ఆలయ పునర్నిర్మాణం తర్వాత దినదిన అభివృద్ధి చెందుతున్నది ప్రకృతి వాతావరణంలో స్వయంభుగా వెలసిన ఆదినారాయణ స్వామి ఆలయంలో బంగారు వెండి బల్లులు దర్శనం ఇస్తాయి వీటిని స్పర్శిస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం కంచికి పోకపోయినా కొడకంచి కి వెళ్లాలని భక్తుల నమ్మకం.




## బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..

ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ అల్లాని రామోజీరావు తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



## బ్రహ్మోత్సవ వివరాలు..

- 1 2 తేదీల్లో అధ్యయనోత్సవాలు పల్లకి సేవ
- 3న పుట్ట బంగారు సేవ అగ్ని ప్రతిష్ట
- 4న శ్రీవారి ధ్వజ రోహణం బేరి పూజ రాత్రి ఆదినారాయణ స్వామి కళ్యాణోత్సవం అశ్వవాహన సేవ
- 5న హోమం బలిహరణం అమ్మవారి విమాన సేవ స్వామి వారి అలకసేవ
- 6న హోమం గరుడ ప్రతిష్ట గరుడ వాహన సేవ
- 7న హోమం బలి హరణం విమాన సేవ స్వామివారి అలకసేవ
- 8న మధ్యాహ్నం స్వామి వారి దివ్య రథోత్సవం ఊరేగింపు జాతర
- 9న తోపు సేవ హోమం ధ్వజ పట ఉద్వాసన పుష్ప యాగం స్వామి వారి ఏకాంత సేవ
- 10న బ్రహ్మోత్సవాల ముగింపు ఉత్సవాలు




# తెల్లాపూర్‌లో కాలువలు కబ్జా!

## రెచ్చిపోతున్న రియల్ మాఫియా

- సిరిమయ కుంట కాల్వను ఖతం చేసేందుకు స్కెచ్
- మూడు సార్లు కాల్వను పూడ్చినా పట్టించుకోని అధికారులు
- తెల్లాపూర్‌లో ప్రశ్నార్ధకంగా మారిన కాల్వల పరిస్థితి
- అక్రమార్కులకు అండగా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

**(రామచంద్రాపురం -సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీలో ఉన్న మేళ్ల చెరువు, చెలికుంట, వనం చెరువుల పరివాహాక ప్రాంతాలు ఇప్పటికే సగం కబ్జాలు కాగా తాజాగా సిరిమయ కుంట కాల్వకు ఎసరు పెట్టారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల బార్డర్ నుండి వచ్చే సిరిమయ కుంట కాల్వను యధేచ్చగా ఆక్రమించి మట్టిని నింపుతున్నారు. సిరిమయ కుంటకు సంబంధించిన కాల్వను మూడు నెలల్లో మూడు సార్లు పూడ్చివేసి నిర్మాణాలు మొదలు పెట్టారు. గతంలో రెండు సార్లు ఇదే విషయంపై స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేసినా ఫలితం మాత్రం శూన్యం. తాజాగా మరోసారి జీ బ్లాక్ వద్ద కుంట కాల్వను మట్టితో నింపడంతో అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో మట్టిని నింపి చదును చేస్తున్నారని, సహజ సిద్దంగా ఉన్న కాల్వల రూపును మార్చి అక్కడ పైప్ లైన్లు వేస్తున్నారని స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఆక్రమణల పర్వం ఎందుకు ఆగడం లేదని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### అక్రమార్కులకు అండగా అధికారులు

తెల్లాపూర్‌లో కాల్వలను చెరబడుతున్న వ్యవహారంలో అధికారుల తీరును స్థానికులు తప్పుబడుతున్నారు. సిరిమయ కుంట కాల్వ కబ్జా విషయంలో గతంలో చాలా సార్లు ఫిర్యాదు చేశామని అయినా అధికారులు తూతూ మంత్రంగా చూసి వెళ్లిపోతున్నారని వాపోయారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారుల సపోర్ట్‌తోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. గతంలోనే చర్యలు తీసుకుని ఉంటే ఇప్పుడు మళ్లీ కాల్వల ఆక్రమణలు జరిగేవి కావని అభిప్రాయ పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు సంబంధిత వ్యక్తులపై కేసులు పెట్టామని చెబుతున్నా ఎక్కడా కాల్వల కబ్జాలు మాత్రం ఆగడం లేదనేది నగ్నసత్యం. నారాయణరావు లే అవుట్‌లో కాల్వలు కబ్జా అవుతున్నా.. జీ బ్లాక్‌లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదనే ఆదేశాలున్నా ఎలా వందల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుండి వినిపిస్తున్న మరో ప్రధాన వాదన. ఏదిఏమైనా ఇంత అధికార యంత్రాంగం పని చేస్తున్నా యథేచ్చగా కాల్వలు కబ్జాకు గురికావడంపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని జల సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహులు కోరుతున్నారు. అన్ని శాఖల అధికారులకు ఎప్పటి నుండో పిర్యాధులు చేస్తున్నానని పేర్కొన్నారు.



# మితిమీరుతున్న కాంగ్రెస్ మోసాలు

## బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (సిరి న్యూస్):** అమలు కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు గాంధీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, బట్టి జగపతి, మల్లికార్జున్ గౌడ్, కృష్ణారెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు తో పాటు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ....తమ హయాంలో పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించి సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. కాని మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారని, ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నరన్నారు. సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారని ఆరోపించారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదన్నారు. ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మహాత్మా గాంధీ గారిని సవినయంగా కోరుకుంటున్నామని, నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్ధ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని గాంధీని వేడుకుంటున్నట్లు తెలిపారు. దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని గాంధీని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు బీమరి.కిషోర్ జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, రవీ



దివాకర్, మెదక్,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ప్రభు రెడ్డి, మోచి. కిషన్,పాపయ్య, రాజు, శంకర్, చంద్రశేఖర్ గౌడ్, మధు, బట్టి. ఉదయ్, శ్రీకాంత్, సంతోష్, ఫాజిల్, అరుణ్, సాయిలు, సాయ గౌడ్, మోహన్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య,శ్రీధర్ రెడ్డి, కిరణ్, వినయ్,రంజిత్, చాంద్ పాషా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పి ని కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**సంగారెడ్డి, జనవరి 30 ( సిరి న్యూస్ ) :**ఈ నెల 22 న కొండాపూర్ మండల్ హరిదాస్పూర్ గ్రామానికి చెందిన మన్నె సంజీవయ్య వారి కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన మందాపురం వెంకటేశం గౌడ్,సాయి గౌడ్, ప్రశాంత్ గౌడ్,ప్రసాద్ గౌడ్లు గోడ్డలి తో,రాడు పైపు తో దాడి చేసి ఒళ్లంతా గాయాలు చేసిన వారి పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు , అత్యాయత్నం కింద తక్షణం అరెస్ట్ చేయాలని బాధితుల పక్షాన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎస్పీ దృష్టికి తేవడంతో విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి డిఎస్పికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏఎస్పి ని కలిసి ఫిర్యాదు చేసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, డివిఎంసి మెంబర్ కాశ పాగా ఇమ్మయ్య, పెద్దాపురం అశోక్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు గోపులారం ప్రేమానందం, కామగళ్ల నాగరాజు, ఎర్రారం దేవదాస్, ఆందోల్ మల్లేశం జిల్లా అధ్యక్షులు మాల మహానాడు, జోగ్యాల్ల రాజు అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి, దేవదాస్, రవీందర్, కరుణాకర్, బహుజన ప్రసాద్, ప్రశాంత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి



**రామచంద్రపురం, జనవరి 30 సిరి న్యూస్:** భారతి నగర్ డివిజన్ పరిధి లో మ్యాక్ సొసైటీ కాలనీ వద్ద మహాత్మ గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి గురువారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీ అని అన్నారు . దేశానికి గాంధీ చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరినీ ప్రభావితం చేసిన ఏకైక వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు.వారి తో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీ డైరెక్టర్లు,బి.అర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం గాంధీజీకి వినతిపత్రం



**మనోహరాబాద్, జనవరి 30 సిరి న్యూస్:** కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం అధిష్టానం పిలుపు మేరకు గురువారం మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహానికి టిఆర్ఎస్ నాయకులు వివిధ పత్రం సమర్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా ముంచుతున్నారని టిఆర్ఎస్ నాయకులు పురం రవికుమార్ ముదిరాజ్, తాజా మాజీ సర్పంచులు పూల అర్జున్, బిక్షపతి, నాయకులు ఆంజనేయులు, టివి రావు, ప్రభాకర్ తదితరులు ఆరోపించారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



### మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, జనవరి 30(సిరి న్యూస్):** మహా త్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సదాశివపేట లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు... ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు..ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు అని వేడుకున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, చీల మల్లన్న, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కోడూరు రమేష్, సుధీర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసిలు సత్యనారా యణ, భాస్కర్ సుధాకర్, మాధవరెడ్డి, అహ్మద్, మాజీ కౌన్సిలర్లు సాతాన్ని శ్రీశైలం, ఆకుల శివకు మార్, ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, మోబిన్, షఫీ, నసీర్, కోడూరు అంజన్న, తాజా మాజీ సర్పంచ్లు మునిగే నవీన్, లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, హనుమంత్ రెడ్డి, సలావుద్దీన్, దశరథ్, శేఖర్, సంగమేశ్వర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, నాయకులు కామిల్, విజయ్‌కుమార్, బరాడి శివ,విట్టల్ రెడ్డి, అరీఫ్, కామిల్, సంగన్న, శ్రీశైలం, మాణిక్ రెడ్డి, అక్షయ్, హరీష్, బసవరాజ్ ,నర్సింలు, మనోహర్ తదితర మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం

### నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం



**గుమ్మడిదల రూరల్, జనవరి 30 సిరి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అయినా నేటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం గుగుమ్మడిదల మున్సిపల్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు రాజశేఖర్, హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేణు, సంజీవరెడ్డి, మొగులయ్య, వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పి సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్ మురళి, మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్, ఎండి గౌస్, చంద్రారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, సత్తయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి



**నారాయణఖేడ్, జనవరి 30 (సిరి న్యూస్) :** మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మునిగల మాణిక్ ప్రభు, మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సత్యం, ధర్మం, నీతి, నిజాయితీ, అహింస సత్యాగ్రహాలతో బ్రిటిష్ పాలకులను దేశం నుండి తరిమి కొట్టి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారం కృష్ణమూర్తి. జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరు రాజు, సంఘం నాయకులు పంతంగి రమేష్, బి. గంగయ్య, రత కంటి రవీందర్, దారం కృష్ణమూర్తి, గుజ్జల్ వార్ సంతోష్ కోటగిరి ప్రభు రాజ్, అర్థం సురేష్, గంగ చంద్రశేఖర్ కన్నయ్య గారి భూమయ్య, దత్త సంగమేశ్వర్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, జనవరి 30 (సిరి న్యూస్) :** మనూర్ మండలం బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పండరి, ఉప సర్పంచ్ సునీల్, అశోక్,ఆంజనేయులు, రజాక్,ప్రభాకర్, తరుణ్, నరసింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**గుమ్మడిదల, జనవరి 30 సిరి న్యూస్ :** గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీల కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బొంతపల్లి పారిశ్రామిక వాడలోని హెటిరో పరిశ్రమ సీనియర్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ దానాలలో కెల్లా విద్యా దానం గొప్పది, ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులు మిన్న అంటూ హెటిరో సంస్థ వారు మండలంలోని ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు, బ్యాగులు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటి అనేక రకాల విద్యా,ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సంస్థ సహాయ సహకారాలు మా పాఠశాలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్లా, వినోద్, సునీత, అపర్ణ, శారద, బుజ్జి బాయ్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో బేటి బచావో బేటి పడావో



**రామాయంపేట జనవరి 30 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం డి.ధర్మారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిళా సాధికారత కేంద్రం వారు జనవరి 22 నుండి మార్చి 8 వరకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ హరి ప్రియ మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించే విషయంలో మీ వంతు బాధ్యత ఉందని అలాగే ఆడపిల్లలను రక్షించే విషయములో మన అందరం కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు.అలాగే పిసి పెండెంట్ యాక్ట్ గురించి ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.అదే విదంగా మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే విషయాల గురించి వివరిస్తూ అలాగే గ్రామాలలో వారి దృష్టికి ఏమైనా బాల్యవివాహాలు గాని ఏమైనా పిల్లలకు సంబంధించిన సమస్యలు ఉంటే 1098 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆమె తెలియపరచారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి ప్రియ,మహిళా సాధికారత కేంద్రం సంతోషి ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

**వెల్దుర్తి, జనవరి 30, సిరి న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇవ్వాలటితో 420 రోజులు పూర్తి అవుతుంది ఎన్నికల అప్పుడు 420 కల్లబొల్లి హామీలను ఇచ్చి అందులో తూతు మంత్రంగా ఒక రెండు హామీలు అమలు చేసి..ఎప్పటికప్పుడు మాటలు మారుస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సకాలంలో రైతు రుణమాఫీ చేయకుండా రెండు పంటలకు రైతు భరోసా ఇవ్వకుండా పెంచుతామన్న పెన్షన్లు ఇవ్వకుండా...పబ్బం గడుపుతున్న ఈ కాంగ్రెస్ పార్టీ నిరంకుశ మోసాల వైఖరికి నిరసనగా గాంధీ వర్ధంతి సందర్భంగా వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వెల్దుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, వెల్దుర్తి మాజీ సర్పంచ్ వెన్నవరం మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి తోట నరసింహులు జగ్గా అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి



**అందోల్ , జనవరి 30 సిరి న్యూస్ :** జోగిపేటలో క్లాక్ టవర్ దగ్గర మహాత్మ గాంధీ విగ్రహానికి 1వార్డ్ మాజీ కౌన్సిలర్ డకూరి శివశంకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముడు అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాలైన్నా ఛేదించవచ్చని నిరూపించి, వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి, ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పాడని తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం



**పెద్ద శంకరం పేట, జనవరి 30 (సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి గురువారంతో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి పూటకో మాట మారుస్తున్న రేవంత్ రెడ్డి వైఖరి కి నిరసనగా పట్టణం లోని గాంధీ విగ్రహాలకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహత్మ గాంధీ విగ్రహానికి . వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్య క్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, భూత్కూరి సుభాష్, సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ కోఆప్షన్ యాదుల్లా, మూసాపేట మాజీ సర్పంచ్ నరసింహులు సెట్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంచరీ మాణిక్యం, సారా అశోక్, మంగలి శ్రీనివాస్, టెంకటి అశోక్, నాందేడ్ దుర్గయ్య, నాందేడ్ సాయిలు, నగేష్, శనిగరి సాయిలు, హరిజన్ బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం పూర్తి విఫలం



**కౌడిపల్లి జనవరి 30 (సిరి న్యూస్) :** అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు కళ్ళు తెరిపించాలని ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఇచ్చిన హామీల విఫలమైందని మండల బిఆర్ఎస్ శ్రేణులు గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని రైలాపూర్ గేటు సమీపంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిచే విధంగా గాంధీ మహాత్ముని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్మైపేట ఎల్లం ఉప సర్పంచ్ నరహరి,నాయకులు నర్సింలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని విమర్శిస్తే సహించేది



**కొల్చారం, జనవరి 30(సిరిన్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. మాది ఉద్యమ పార్టీ అని అక్కడి నుండి ఇక్కడి వరకు వచ్చామని.. ఇప్పుడు కూడా ప్రజల పక్షాన ఉద్యమం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, కరెంటు రాజా గౌడ్ అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై అనుచిత విమర్శలు చేసే సహించేది లేదని, తాము ఉద్యమ పార్టీ నుండి వచ్చామని, ఉద్యమాలు చేయడం కొత్త కాదని. ప్రజల తరఫున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు చేయలేదని, కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే కల్పించిందని, అది కూడా సమయానికి రాని బస్సులు వచ్చిన బస్సులు కూడా కిక్కిరిసిపోతున్నాయని. దీనికి కూడా మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మనోహర్మృత్యం, ప్రవీణ్ కుమార్ గుప్తా, మేదరి విట్టల్, ఖదీర్, చౌరి గారి అశోక్, గ్యాస్ కృష్ణ, ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకటేశం, గౌరీ శంకర్ పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు



**వెల్దుర్తి, జనవరి 30 సిరి న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని తాహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి తహసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్ రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ స్టూడెంట్స్ అవార్డ్స్ అందజేసిన వడ్ల నవీన్ కుమార్



**చేగుంట, జనవరి 30 సిరి న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ అవార్డులు అందజేసిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరియైన సమయానికి పాఠశాలకు రావడం, అటెండెన్స్ ఫుల్ ఉ ండడం,విద్యలో రాణించడం, క్రమశిక్షణతో ఉండడం,ఆటలు పోటీల్లో రాణించడం ఇవి బెస్ట్ స్టూడెంట్ కు ఉండవలసిన లక్షణాలు వీటిని పరిగణలోకి తీసుకొని టెన్త్ క్లాస్ విద్యార్థులను ఇద్దరినీ హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం సెలెక్ట్ చేయడం జరిగింది విద్యార్థులు , పి ఇందు శ్రీ, వై రేవతి, సెలెక్ట్ అయ్యారు వీరికి నేడు పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు,రాజేశ్వర్, , సురేందర్, లక్ష్మణ్, వెంకటేష్, మనోహర్, సరస్వతి, శ్రీ వాణి, ఉమ, ఉమాదేవి, రాధా, రమ, ఉమామహేశ్వరి, రమాదేవి, శృతి, సత్యనారాయణ, రమేష్ తదితరులుపాల్గొన్నారు.

## గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం



**చిలిపిచేడ్ జనవరి 30 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కానీ 420 రోజులు గడుస్తున్న కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరు గ్యారెంటీలని ప్రజా పాలన వ్యవస్థ మాది అని చెప్పుకుంటూ ప్రజలను నట్టేట్లో ముంచేస్తున్నారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అవి అమలు చేసే దిశగా వారికి చిత్తశుద్ధిని కల్పించాలని గాంధీని వేడుకున్నారు. అదేవిధంగా మంగళవారం నాడు మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తన స్థాయిని తెలుసుకొని ప్రవర్తించాలని పార్టీలపరంగా గెలుపోవటములైన విషయాలను మాట్లాడితే ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిందని మోసపూరిత చర్యల్లో ముందు కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి ఉపాధ్యక్షుడు బేస్త లక్ష్మణ్ వీరస్వామి రాజిరెడ్డి మాజీ సర్పంచులు యాదగిరి గోపాల్ రెడ్డి లక్ష్మణ్ సీనియర్ నాయకులు షఫీ యువజన నాయకులు గంగాధర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం





- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- బైక్ ర్యాలీ, గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం

**నారాయణఖేడ్, జనవరి 30 (సిరి న్యూస్):** భారత జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే ఆఫీస్ నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీగా వెళ్లి నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించి.. వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేటీఆర్ పిలుపుమేరకు మహాత్మా గాంధీ కి వినతిపత్రం ఇస్తూ రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గురువారం 420 రోజులు పూర్తి అయినా సందర్భంగా వారు ఇచ్చిన 420 హామీలలో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధి ప్రసాదించాలని మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రామ్ సింగ్, విఠల్ రావు పటేల్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కర్, ముజామిల్,కో ఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుల్ల,గని, మండల పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్,మాజీ సర్పంచులు వెంకన్న, సంగప్ప,యాకూబ్, శ్యామ్,రాజు నాయక్, రాములు నాయక్, దత్తు, రాజు, సల్మాన్,సిద్దు,గోపి, నాయకులు కోణం అంజయ్య, నారాయణ, నరసింహ గౌడ్, గంగారెడ్డి, శ్రీధర్ పటేల్, మచ్చేందర్, బాలరాజ్ సాగర్, ప్రశాంత్ సాగర్, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, శ్రీకాంత్, సాయి యాదవ్, సలీం, సురేష్, మల్లేష్, చింటూ, కర్ణం రాజు, వెంకటేశం తదితరులుపాల్గొన్నారు.

# అండర్ 15 రగ్బీకి 16 మంది క్రీడాకారులు ఎంపిక



**చేగుంట, జనవరి 30 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంటలోని ఇండోర్ మల్టీప్లెక్స్ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 15 సెమీ కాంటాక్ట్ రగ్బీ సెలక్షన్స్ కి జిల్లా నలుమూలల నుండి 120 పైబడి క్రీడాకారులు, పాల్గొనగా అందులో నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపిన 16 మంది క్రీడాకారునిలు, 16 మంది క్రీడాకారులను సెలెక్ట్ చేయడం జరిగిందని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు.ఎంపికయిన బాలుర విభాగంలో నరేష్ జడ్ .పి.హెచ్ యస్ చేగుంట, అభిచరన్ మెదక్, అఖిల్ రామాయంపేట,మనోహర్ మెదక్, నరేందర్ రామాయంపేట,ధీరజ్ నిజాంపేట్, విట్టు చేగుంట, చైతన్య చేగుంట,రవి,చరణ్ చేగుంట, శివ నిజాంపేట్, హర్షవర్ధన్ రామాయంపేట, బాలు మెదక్, స్టాండ్ బై గా చంద్ర రామాయంపేట,మధుకర్ నిజాంపేట్ కాగా,బాలికల విభాగంలో చేగుంటకు చెందిన లాస్య,గాయత్రి,దేవి,మౌనిక,దివ్య,పవిత్ర, అక్షయ మెదక్ చెందిన సారిభా,సాహితీ,నందిని నిజాంపేట కు చెందిన అరుణ,సంజన ప్రియ ఎంపికవగా,స్టాండ్ బై గా నిహారిక,వర్ష శ్రీ,సాత్విక,మధుప్రియ ఎంపిక య్యారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రిఫరీలు నవీన్,మహేష్,మోహన్,పి.డీ లు ప్రవీణ్,స్తుతి గీత,సరిత,దిలీప్,చంటి,కోచ్లు సంతోష్, ప్రభాకర్ పాల్గొన్నారు,ఎంపికైన వీరు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో మంచిర్యాల జిల్లా కేంద్రం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు,పి. ఈ. టీ లు హర్షం వ్యక్తం చేశారు.

# దివ్యాంగుల పరికరాల కోసం శిబిరం ఏర్పాటు



**రామాయంపేట జనవరి 30 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలీంకో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత బ్యాటరీ ఎంపిక , కృతిమ అవయవాల కొలతల కోసం శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ అధికారి హైమావతి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఉచిత పరికరాల కోసం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దివ్యాంగుల కొరకు ఉచిత పరికరాల కోసం ఈరోజు రామాయంపేటలో ప్రాజెక్టు కింద ఉ న్న ఏడు మండలాల దివ్యాంగుల శిబిరాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన దివ్యాంగులు ఎవరైతే ఉన్నారో వారికి ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ,అందులుగా ఉన్న వారికి చేతి కర్ర వీల్ చెర్ లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలీంకో సంస్థ ద్వారా వీరికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రేపు నర్సాపూర్ లో దివ్యాంగుల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దివ్యాంగుల సర్టిఫికెట్ ఆధారంగానే వారికి ఉచితంగా ఈ పరికరాలు పంపిణి చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిడబ్ల్యూఓ అధికారి హైమావతి,మండల సిడిపిఓ స్వరూప రాణి,జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాండు,జిల్లా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి కుమార్,గౌరవ అధ్యక్షులు సంజీవులు,జిల్లా వికలాంగుల మహిళా విభాగం అధ్యక్షురాలు గంగమణి పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో నిరసన



**రామచంద్రపురం, జనవరి 30 సిరి న్యూస్ :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో కౌన్సిల్ సమావేశం లో తీవ్ర నిరసన వ్యక్తం చేసిన భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత ఏడాది కాలం నుండి అభివృద్ధి పనులు కానందుకు ప్రజల తరుపున పనుల కోసం నిధులు అడిగితే అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం అని వారు అన్నారు.బి.ఆర్.ఎస్ మహిళా కార్పొరేటర్‌లు ప్రదర్శించిన ప్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించివేయడం, రౌడీముకల్లా సభలో వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని కార్పొరేటర్ గారు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అని అన్నారు.

# బొల్లారం కమీషనర్‌గా మధుసూదన్ రెడ్డి



**ఐడిఏ బొల్లారం, జనవరి 30 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం కమీషనర్‌గా పి.మధుసూదన్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. అమీన్పూర్ లో ఆర్ఓ గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన మంగతయారు జి హెచ్ ఎం సి కి బదిలీ ఐనట్లు%ప్త% సమాచారం. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ భాధ్యతలు నిర్వర్తిస్థానని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి కి కార్యాలయం సిబ్బంది ఘనస్వాగతం పలికారు. గతంలో గ్రామ పంచాయతీ ఈ ఓ గా బొల్లారంలో పనిచేశారు.

# ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



**హత్నూర, జనవరి 30 సిరి న్యూస్ :** ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏం.ఎ. హకీమ్ మండిపడ్డారు. గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13 నెలల కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు.అసత్య ప్రచారాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను పక్కదారిన పట్టిస్తున్నారన్నారు. ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వంపై ప్రోటోకాల్ పేరుతో ప్రజా పాలనలో గొడవలకు పాల్పడుతున్నారని వాటిని మానుకోవాలన్నారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. గృహిణిగా ఉండే సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే స్థాయికి నిలబెట్టింది కిందిస్థాయి కాంగ్రెస్ నాయకులే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారి గుంతం కృష్ణ, ప్రసాద్ గౌస్,కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**సిరిహత్నూర జనవరి 30:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపణలు చేస్తూ హత్నూర మండలంలోని దౌల్తాబాద్ నస్తీపూర్ లింగాపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టారు. ఇచ్చిన హామీలు తులం బంగారం 4000 పెన్షన్ రైతు భరోసా అనేక హామీలు విస్మరించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ (అజ్జు) బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ కిషన్ గౌడ్ పిలముల యాదయ్య పిలముల నవీన్ ఆరెకటికి నందు సదానందం ప్రశాంత్ హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు



# ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం



**గుమ్మడిదల రూరల్, జనవరి 30 సిరి న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అయినా నేటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం గురువారం గుమ్మడిదల మున్సిపల్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు రాజశేఖర్, హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వేణు, సంజీవరెడ్డి, మొగులయ్య, వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పి సంజీవరెడ్డి, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్ మురళి, మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్, ఎండి గౌస్, చంద్రారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, సత్తయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికల్లో చిట్టిమల్లి వైపే అన్ని వర్గాల చూపు

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలు
- బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నరేందర్ రెడ్డి
- అన్ని పార్టీలకు అతీతంగా జడ్పిటిసి అవకాశం కల్పించాలని కోరుతున్న ప్రజలు
- పార్టీ ఏదైనా వ్యక్తిగతంగా అందరి మన్ననలు పొందుతున్న వ్యక్తిగా గుర్తింపు

**రామాయంపేట జనవరి 30 (సిరి న్యూస్) :** ఒక పార్టీకి చెందిన వ్యక్తి సాధారణంగా ఆ పార్టీ వ్యక్తులే అభిమానించడం సర్వసాధారణం. అయితే అందుకు భిన్నంగా ఆ వ్యక్తిని అన్ని పార్టీలతో పాటు మండల ప్రజలు అభిమానించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం అవుతుంది. తాను పార్టీలోకి కాకుండా అన్ని వర్ణ వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేయడంతో పాటు ఆయన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరికి కుల మత పార్టీ వర్గ బేధాలు లేకుండా సేవలు చేస్తూ నిత్యం ప్రజలు సేవలు ఉంటున్నారు. ఆయనే రామయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన చిట్టిమల్లి నరేందర్ రెడ్డి. గతంలో ఆయన బిఆర్ఎస్ పార్టీకి గ్రామ శాఖ అధ్యక్షునిగా, మండల స్థాయిలో సైతం పలు పదవులు అనుభవించిన వ్యక్తి. అయినప్పటికీ ఆయన పార్టీ అనే భేదం లేకుండా అందరూ తన వారి అని సహృదయంతో ఆపద వచ్చిన ప్రతి ఒక్కరికి ఆశ్రయం ఇవ్వడంతో పాటు అండగా ఉండి సేవలు చేయడం జరిగింది. దీంతో రామయంపేట మండల%శీ% తో పాటు చుట్టుపక్కల మండలంలో సైతం ఆయన తన గుర్తింపు తెచ్చుకోవడం జరిగింది. నరేందర్ రెడ్డి చేసిన పలు కార్యక్రమాల పట్ల పార్టీ కార్యకర్తలతో పాటు నాయకులు అధిష్టానం ఆయనకు ఉన్నత స్థానం కల్పించాలని అభిప్రాయం బహిరంగంగా చెప్పడం జరుగుతుంది. నరేందర్ రెడ్డి కి మంచి స్థానం కల్పిస్తే మరింత ఉత్సాహంగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీకి అండగా ఉంటామని కార్యకర్తలు సైతం బహిరంగంగా చెప్పడం గమనార్హం. గ్రామస్థాయి



నుండి మండల జిల్లా స్థాయికి ఎదిగిన ఇలాంటి నాయకునికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం ఆలోచించి నరేందర్ రెడ్డి కి ఉన్నత స్థానం కల్పిస్తే మంచి భవిష్యత్తు పాటితోపాటు తమకు కూడా ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీఎస్టీలను అవమానిస్తే అట్రాసిటీ కేసు నమోదు



**చేగుంట జనవరి 30,సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని పోలంపల్లి గ్రామంలో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్ ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ కార్యక్రమం పాలంపల్లి ఎస్సీ కాలనీలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 250,000 రెండు లక్షల 50 వేల రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమం లో చేగుంట ఎస్సీ హాస్టల్ వార్డెన్ కొత్తపల్లి రమేష్, పాలంపల్లి గ్రామ సెక్రెటరీ స్రవంతి, చేగుంట హెడ్ కానిస్టేబుల్, జి సత్తయ్య, వివిధ శాఖల మండల్ అధికారులు, గ్రామస్తులు కొండి మల్లేశం, టప్ప భాను, డిస్ రాజు, యాదగిరి, కిషన్ రమేష్, దుర్గయ్య, బాల్ నర్సింలు, కిషన్ పద్మయ్య, నాగరాజు, టి కిష్టయ్య వై శివ, బాలకృష్ణ, సురేష్, ప్రశాంత్, చందు, ఎస్ స్వామి, మహిళలు,, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి నలుగురిపై కేసు నమోదు



**వెల్దుర్తి, జనవరి 30 సిరి న్యూస్ :**పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురిపై కేసు నమోదు చేసి 26,570 రూపాయలు స్వాధీన పరచుకున్న ఘటన మండల కేంద్రమైన వెల్దుర్తి లోని అంగడిపేటలో వాడలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రమైన వెల్దుర్తి లోని అంగడిపేట వాడలో నివసించే నీరుడి భరత్ తను నివసించే ఇంటి మెట్ల పక్కన ఉన్న వరండాపై డబ్బులు పెట్టి మూడుముక్కలాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని. ఈ దాడిలో నీరుడి భరత్. దండెం ఆదర్శ్. కొయ్యల శంకర్. బోళ్ల తిరుపతి. వద్దనుండి రూ 26,570. రూపాయల నగదు 52 పేకా ముక్కలను స్వాధీనం చేసుకొని పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజు తెలిపారు

## హక్కులు పొందేందుకు ప్రజలను చైతన్యం చేయాలి



**అందోల్, జనవరి 30 సిరి న్యూస్ :** అందోల్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయినను వజోత్సవాలుగా జరుపుకోకపోవడం చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతుందన్నారు, ప్రజలకు రాజ్యాంగం పలాలు ఏవైతే ప్రభుత్వాలు ఉచితంగా ఇవ్వాలన్నదో విద్యా, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయాన్ని, సంక్షేమాన్ని విస్మరించి అమలు కానీ పథకాలు తప్ప రాజ్యాంగం కల్పించిన లక్ష్యాలను,ఆశయాలను సాధించలేక పోతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు, పట్టణ అధ్యక్షులు భుజంగరావు,నాయకులు సంజీవయ్య, ఎం.మల్లేశం,ఆంజనేయులు, జి.మలేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## “ఖేడ్”ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు మహోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి**

**నారాయణఖేడ్ జనవరి 30 (సిరి న్యూస్):** నారాయణఖేడ్, జంట గ్రామమైన మంగళ్‌పేట ఆర్టీసీబస్ డిపోలో గురువారం నాడు, జాతీయ రోడ్డు మహోత్సవాలు కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడపాలని, బస్సులో 50 మంది ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయని దాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లు బస్సులు జాగ్రత్తగా నడపాలన్నారు. ఒకప్పుడు నారాయణఖేడ్ కు రెండే బస్సులు వచ్చేవని ఇప్పుడు నారాయణఖేడ్ లోనే బస్సు డిపో కావడం గర్వంగా ఉందన్నారు. ఈ డిపోకు 27 బస్సులు కావాలని ప్రతిపాదనలు మంత్రికి ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. త్వరలోనే ఆ బస్సులు మన ఆర్టీసీ డిపోకు వస్తాయని అన్నారు. ఒకప్పుడు ఏ వాహనము ఉండేది కాదని ప్రజలందరూ ఆర్టీసీ బస్సుల్లోనే తిరిగే వారిని ఇప్పుడు ప్రస్తుతం ప్రైవేట్ వాహనాలు పెరిగాయని ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ప్రజలకు ఎంతో సురక్షితంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు సమయపాలన పాటించి నారాయణఖే డిపోకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.డిపో మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ నారాయణఖేడ్ డిపోకు డ్రైవర్లు కండక్టర్లు తక్కువగా ఉన్నారని కొత్త రిక్రూట్మెంట్ చేసి నారాయణఖేడ్ డిపోకు కేటాయించాలని ఎమ్మెల్యేకు కోరారు. ఆ తర్వాత కార్మికులు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో నెట్టుకు వస్తున్నామని మాకు తెల్ల రేషన్ కార్డులు ఇంటి స్థలాలకు జాగా ఇవ్వాలని ఎమ్మెల్యేకు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, పాండు, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు





**కలెక్టరేట్‌లో ఘనంగా సంస్మరణ దినోత్సవం**

**సంగారెడ్డి, జనవరి 30 ( సిరి న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సంస్మరణ ను శహీద్ దివాస్ గా పాటిస్తు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం ను నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ దేశానికి గాంధీ మహాత్మా అందించిన త్యాగాన్ని సిద్ధాంతాలను స్మరించుకునే రోజు అని ,జనవరి 30 శహిద్ దివాస్ గా పాటిస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పరమేష్ , జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్, గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, జనవరి 30 సిరి న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లు ఆవిష్కరించారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డీలర్లకు తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు,. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



బుధవారం ఆదిలాబాద్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో
ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య , జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం తదితరులు

# బిజెపి అభ్యర్థులను
# నిండు మనసుతో ఆశీర్వదించండి

- విలువలతో కూడిన వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చింది
- సమస్యల పరిష్కారంలో ముందుండే వారికే ఓటెయ్యండి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం
- మీడియా సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సంగారెడ్డి, సిరి న్యూస్ ప్రతినిధి, జనవరి 30 :** మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ లోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇద్దరు అభ్యర్థులను ఈ సందర్భంగా మీడియాకు పరిచయం చేశారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ... గత బీఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వలకు పట్టభద్రులు ఎన్నికల సమయంలోనే గుర్తుకు వస్తారని విమర్శించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేసే మంచి వ్యక్తులను బిజెపి అధిష్టానం అభ్యర్థులుగా ఎంపిక చేసిందని అన్నారు. అంజిరెడ్డి, కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీ నగేష్ కోరారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... విలువలతో కూడిన వ్యక్తిత్వం గల ఇద్దరు అభ్యర్థులను పట్టభద్రులు, ఉపాధ్యాయులు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ..** 30 ఏళ్లుగా ఎస్ ఆర్ ట్రస్టు తరపున సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు బిజెపి అధిష్టానం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందన్నారు. యువత, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వైద్యుల తరపున మండలిలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిందని అంజిరెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మోదీ పారదర్శకంగా పని చేయడం వల్ల పదేళ్ల పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ రాలేదన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అంజిరెడ్డి హామీ ఇచ్చారు. అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిదగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

**మల్క కొమురయ్య , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి.. మాట్లాడుతూ..** గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని... బిజెపి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ నియోజకవర్గం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. ఉపాధ్యాయులకు జీతాలు ఒకటో తేదీన రావడం లేదని, పెండింగ్ డీఏ లు ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కావడం లేదని కొమురయ్య తెలిపారు. 40 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉన్నందున పూర్తి అవగాహన తనకు ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి విద్యారంగ, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు మేధావులని వారికి అన్ని విషయాలు తెలుసునని... సరైన నిర్ణయం తీసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేయాలని కొమురయ్య కోరారు.

కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు బ్రహ్మానందం , నియోజకవర్గ కన్వీనర్ విజయ్ బోయర్ , పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రత్నాకర్ రెడ్డి , పార్టీ సీనియర్ నేత జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి తరలివచ్చి ఇద్దరు అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి



ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య



# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట జనవరి 30. (సిరి న్యూస్) శ్రీ మాణిక్ ప్రభు కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు బిఆర్ఎస్ నాయకుడు వాదోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంది తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్, శివరాజ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ పెద్దలు చిదానందం, విశ్వేశ్వర్, విజయ్ కుమార్, కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివకుమార్,సాతాని శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో

# చిరుత మృతి

### 44వ జాతీయ రహదారి పై ఘటన

**మెదక్ ప్రతినిది, జనవరి 30** (సిరి న్యూస్) రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి చెందిన ఘటన గురువారం నాడు రాత్రి నార్సింగి మండల పరిధిలోని వల్లూరు వద్ద44వ జాతీయ రహదారి పై చోటు చేసుకుంది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి పైనుండి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చిరుత పులికి తీవ్ర గాయాలవ్వగా గాయాలతో తిరిగి అడవిలోకి చిరుత వెళ్తుండగా మరొక గుర్త తెలియని వాహనం ఢీకొనడం అక్కడికక్కడే మృతి చెందిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి పులి మృత దేహాన్ని అటవీ శాఖ అధికారుల డీఎఫ్ఓ జ్యోతి, రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ లకు అప్పజెప్పినట్లు తెలిపారు.

## గంజాయి రవాణాపై

# ఉక్కు పాదం

### వివరాలు వెల్లడించిన అదనపు. ఎస్పీ ఎ.సంజీవ రావు



**సంగారెడ్డి, జనవరి 30** ( సిరి న్యూస్ ) ముంబయి నుంచి ఒడిశాకు తరలిస్తున్న మూడు గంజాయి వాహనాలను మునిపల్లి పోలీసులు, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వారి దగ్గర నుంచి నిషేధిత 32 కిలోల ఎండు గంజాయి, 10 సెల్‌ఫోన్లు, మూడు వాహనాలు, రూ.50వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి తరలిస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మునిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా అదనపు. ఎస్పీ ,సంజీవ రావు, మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం 10.00గంటల సమయంలో కొండాపూర్ సి.ఐ డి వెంకటేశ్, మునిపల్లి ఎస్.ఐ యం.రాజేష్ నాయక్, సిబ్బంది మరియు సిసియస్ సిబ్బందితో కలిసి మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎన్‌హెచ్-65 రోడ్డు పై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, ముంబాయి వైపు నుండి హైదరాబాద్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న వైట్ కలర్ మహీంద్ర బోలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అట్టి బోలెరో పికక్ వాహనం డ్రైవరు సీటు వెనుకల ప్రత్యేకంగా క్యాబిన్ తయారు చేసి అందులో 32 కిలోల ఎండు గంజాయి (08) ప్యాకెట్స్ ఉన్నట్లు గుర్తించి స్వాధీనపరుకోవడం జరిగింది. బోలెరో పికక్ వాహన డ్రైవరుతో సహా అట్టి బోలెరో వాహనానికి పైలెట్ గా వస్తున్న మహీంద్రా బోలెరో వాహనం మరియు షిఫ్ట్ కారు లను 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

### నిందితుల వివరాలు..

బికాస్కుమార్మాలీ తండ్రి బిద్యధర్మాలి, వయస్సు;32 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్/వ్యవసాయం, నివాసం అంతరాబాగ్రామం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. దూకల్లెవసంత్బాబురావు తండ్రి:బాబు రావుడుక్లే, వయస్సు:40 సంవత్సరాలు, నివాసం గోస్వాడి, పరండాగోస్వాడి తాలూక, అనలా, ఉస్మానాబాద్, మహారాష్ట్ర రాష్ట్రం. హన్మంత్రామదాస్పవార్తండ్రి రామదాస్పవార్, వయస్సు:52 సంవత్సరాలు, నివాసం రోహోకల్ గ్రామం, పరండా తాలూక, ధరషు జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. సునీల్ కుమార్ సాహో తండ్రి రమేష్ చంద్ర సాహో, వయస్సు:34 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్,: విద్యుత్ శాఖలో డ్రైవర్, బ్రహ్మపూర్, నీలాద్రి బిహారీ, 4వ లైన్ బ్రహ్మపూర్ సదర్, గణజం ఒడిశా రాష్ట్రం. సంతజ్ఞాని, తండ్రి గంగాధర్జానీ, వయస్సు;25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (బీబీఏ) 3వసంవత్సరం, బెరాహ్హపూర్, నివాసం ఘాసిమాంబగ్రామం, ఒడిశా రాష్ట్రంలోని పుడమరి జిల్లా. అక్షయకుమార్గమంగో తండ్రి జోసెఫ్గమంగో, వయస్సు:25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (బిఎస్సి) 3వ సంవత్సరం బినాయక ఆచారయ డిగ్రీ కళాశాల, బెహ్రాంపూర్, నివాసం బలిబాడ గ్రామం, గజపతి ఒడిశా రాష్ట్రం.రాజ్కుమార్బర్ధన్, తండ్రి స్టీఫెన్బర్ధన్, వయస్సు:21 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (ఆర్ట్స్ 3వసంవత్సరం) శ్రీరామ్కళాశాల, ఒడిశా రాష్ట్రం, కాశీ నగర్‌లో గైబావిలేజ్ & పోస్ట్, గైబయోడిషా రాష్ట్రం.ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాకు చెందిన బికాస్కుమార్మాలీ, రావు సాహెబ్ గెనాకాలే, దూకల్లెవ సంత్బాబురావు, హన్మంత్రామదాస్పవార్ లు గ్యాంగ్ గా ఏర్పడి, బికాస్ కుమార్ మాలీ ఒడిష రాష్ట్రంలో ఎండు గంజాయిని సేకరించి, ఎవరికి తెలియకుండా కార్లలో మరియు ప్రత్యేకంగా క్యాబిన్ తయారు చేసిన బోలెరో వాహనాలలో మహారాష్టకు తీసుకువచ్చి, అక్కడి నుండి రావు సాహెబ్ గెనాకాలే, దూకల్లెవసంత్బాబురావు, హన్మంత్రామదాస్పవార్ ల సహాయంతో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా, మహారాష్టలోని పూణే ,సోలాపూర్, మాలెగావ్, వాశి మరియు గోవాకు చెందిన వారికి అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. మిగతా ఇద్దరు నేరస్తులు 1.రావు సాహెబ్ గెనాకాలే, 2.కృష్ణ పరారీ లో ఉన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగతా వారిని కూడా త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందన్నారు.స్వాధీనపర్చుకొన్న సొత్తు వివరాలు : 32 కిలోల ఎండు గంజాయి, నగదు రూ: 50వేలు, రెండు బొలొరో, ఒకటి స్విఫ్ట్ వాహనాలు, 10 సెల్‌ఫోన్లు చేసుకొన్నారు.

### పరారీలో ఉన్న నిందితుల వివరాలు....

రావు సాహెబ్ గెనాకాలేతండ్రి గెనాకాలే , గ్రామం : సాలసే , తాలూకా కర్మల , జిల్లా సోలాపూర్ , మహారాష్ట్ర, కృష్ణ గ్రామం : ధిగమ్ పోడ్ గ్రామం , గంజాం జిల్లా , ఒడిష రాష్ట్రం ఈ ప్రెస్ మీట్ నందు డి.వెంకటేశ్ సిఐ కొండాపూర్ సర్కిల్, యం రాజేష్ నాయక్ ఎస్ఐ మునిపల్లి, వి.శివ కుమార్ ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి, పి.రాము నాయుడు ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి, శ్రీకాంత్ ఎస్ఐ సిసిఎస్, మరియు సిసియస్ సిబ్బంధి మాణిక్ రెడ్డి ఏఎస్ఐ, హెడ్.కానిస్టేబుల్ రెఖ్య, కానిస్టేబుల్స్ మతీన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, వందాస్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ మరియు మునిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.